REG.No.M.2185 REG-No.N45

The First Telgu Bi-weekly in Andhra Desa, The only Telugu New Paper in H E H The Nizam's Dominions

గోలకొండ పత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపఁబడును

హైదరాబాదు—దక్కను

103144

GOLAKONDA PATRIKA. HYDERABAD Dn

సంపుటము ౫ | ప్రమోదూతనామ సంవత్సర ఆశ్వీజ బ॥ ౪ శనివారము 11—10—30 | సంచిక ౪౨

ఏజెంట్లు కావలయును

మా పత్రికకు చందాదారులను కూర్చుటకు దిగువ స్థలములలో ఏజెంట్లు కావలయును:—

౧. సికింద్రాబాదు, ౨. భువనగిరి, ౩. జనగామ, ౪. వరంగల్లు, ౫. మహబూబాబాదు ౬. ఖమ్మం, ౭. వికారాబాదు, ౮. మహబూబునగరు ౯. నిజామాబాదు, ౧౦. బెజవాడ. ౧౧. కరీంనగరము, ౧౨. నాందేడు, ౧౩. గుల్బర్గా, ౧౪. సూర్యాపేట, ౧౫. మిర్యాలగూడెం, ౧౬. దేవరకొండ, ౧౭. ఆసిఫాబాదు

వివరములకై దిగువవారికి వ్రాయుడు.

మేనేజరు
గోలకొండ పత్రిక
తూపుబజారు హైద్రాబాద్ దక్కన్.



దాసబోధ

చిత్రపటాలంకృతము 8౩౦ పుటలు

శ్రీ శివాజీ చక్రవర్తికొఱకు ప్రత్యేకించి మహర్షి శ్రీసమర్థ రామదాసస్వామి రచించిన మహారాష్ట్ర గ్రంథమునకిది తెలుగు వచనము, శ్రీ శివాజీ నిత్యము పఠించిన పవిత్రగ్రంథము. ఇందు రాజనీతి, వేదాంతము, లోకజ్ఞానము, పరమాత్మను దర్శించు రీతి, మోక్షము, మున్నగు సమూర్చాంశములు గలవు. రానడే గాంధీ, తిలకు మున్నగు మహాత్ములు ప్రశంసించిన గ్రంథరాజము. మానవ జీవితమునకీ గ్రంథరాజము సర్వవిధముల మార్గదర్శకము కాగలదు. ఇందులేని అంశములేదు. కాకతీయ గ్రంథమాలలో నిది నాలుగవ కుసుమము. వెల పోస్టేజికాక రు 4—8—0 లు మాత్రమే. కొలది ప్రతులే కలవు. వలయువారు. కాకతీయ గ్రంథమాల, వరంగల్లు. అని వ్రాయవలెను.

కోర్టు ఆఫ్ వార్డ్సు నివేదిక

౧౩౪౮ ఫ. సంవత్సర నివేదిక ఇటీవల ప్రకటింపబడినది. నివేదిక కాలమున మార్క్సీ గుబాంగోను, ఖాన్ సాహెబ్ అధ్యక్షులుగ నుండిరి. సంవత్సరారంభమునుండి ౨౫ వ అబాను వరకు సహాయాధికారము టి. జె. టాస్కరుగారి యాధీనములో నుండెను. ౨౬ అబానునుండి సంవత్సరాంతము వరకు క్రిష్ణముగారి యాజమాన్యమున నుండెను. సంవత్సరారంభమునుండి అమర్దాదు ౨౦ తేదీవరకు విధిగా రథికారమున నుండెను. ౨౧ అమర్దాదునుండి సంవత్సరాంతము వరకు టాస్కరుగారధికారములో యుండెను.

ఆధీనమునందున్న ఇస్టేట్లు

సంవత్సరారంభమున ౬౭ ఇస్టేట్లుండెను. అందులో ౫౩ ఇస్టేట్లతో నేరుగ సంబంధముండెను. మిగత ౧౪ గౌరవమేనేజర్ల యాధీనములో యుండెను. ౫౩ ఇస్టేట్లనుండి ౧౩ ఇస్టేట్లు విడుదల చేయబడెను. ౭ నూతన ఇస్టేట్లు చేర్చుకొనబడెను. గౌరవ మేనేజరుల యాధీనములోయున్న ౧౪ ఇస్టేట్లనుండి ౬ ఇస్టేట్లు విడుదలచేయబడినవి.

ఈవిధముగ క్రితసంఖ్యవిముకన్న ౧౬ ఇస్టేట్లు తగ్గియున్నవి. సంవత్సరాంతమువరకు ౫౧ ఇస్టేట్లు యుండెను.

ఈ దిగువ ఇస్టేట్లు ఆధీనములో నుంచుకొనుటకు నిరాకరించబడినవి,—

ఉత్తమరాజా కొండలరావు యాసీన్ ఖాన్ హనుమంతరెడ్డి, హనుమాన్ బక్ష సయ్యదు ముజాహిదు దిగువ పట్టికవలన ఇస్టేట్ల వివరములు తెలియును.

ఇస్టేటువిధము	నేరధికారము	గౌరవమేనేజరధికారము
జాగీరు	౨౯	౪
మఖ్తా	౧	౧
ఇనాం	౧	౧
పట్టేదారి	౪	౧
ఇతరములు	౮	౧
మొత్తము	౪౩	౮

విడుదలైన ఇస్టేట్లు

నేరధికారములోయున్న ఇస్టేట్లలో దిగువ ౧౩ ఇస్టేట్లు విడుదల చేయబడినవి.

౧ ఉదెసింగు మోహన్‌లాల్
౨. మబ్సాక్
౩. రఘోత్తమరావు
౪. రాజాపేట, రామచంద్రరావు
౫. అమ్జదుల్లాషా
౬. హసనొద్దీన్ ఖాన్
౭ ఎలిదాసుఖాన్
౮. మొహమ్మదలీఖాన్
౯. అంజనాబాయి
౧౦ గోపాలపేట
౧౧. కేశవులు
౧౨ షేఖ్ అబ్దుల్లా
౧౩ యూసుఫ్ ముల్క్

గౌరవాధికారమునుండి విడుదలైన ఇస్టేట్లు

౧. కరీముద్దీన్, అబ్దుల్ అజీజ్ ౨. చింతోడు ౩. ఫఖ్రుఅలీ ౪. సర్ఫరాజ్‌ఖాన్ ౫. వేంకట శ్రీనివాసరావు ౬. వెంకటప్ప అనునవి.

౧ అబ్దుల్ జంగు ౨ బదిబె అలీఖాన్ ౩ అఫ్జల్ ఖాన్

ఈ మూడు ఇస్టేట్లు కోర్టుయాజమాన్యమునకు తీసికొబడినవి

విడుదల కమిటీ

౧౩౪౫ ఫ. ౨౦ ఆబాను ౩వ తేది ప్రభువుగారి ఫర్మాన్ ప్రకారము దిగువ అధికారుల కమిటీ వయస్సు వచ్చిన వార్డ్ల ఇస్టేట్లు విడుదల చేయుటకై విచారణచేసి తన సిఫార్సులు ప్రభుత్వముద్వారా ప్రభువుగారి సముఖమున నంపుటకు నియమింపబడెను.

౧ టి. జె. టాస్కర్ గారు అధ్యక్షులు.

సభ్యులు

౨ ఖ్వాజాముర్తి నవాబు హోష్యార్ జంగుబహదురు
౩ నవాబు సమదయార్జంగు బహదురుగారు

పైనిశాఖ కార్యదర్శి

కమిటీవారు ౧౩౪౬ ఫ. లోను, ౧౩౪౭ ఫ. లోను దిగువ ఇస్టేట్లగూర్చి విచారణచేసి విడుదల చేయుటకు సిఫారసుచేసిరి,—

౧ రాజరాయె రాయాన్ ౨ రౌనఖ్ అలీమీర్జా ౩ హాంసేన్‌అలీఖాన్ ౪ కల్యాణరావు ౫ రాజాపేట ౬ సర్దారుజంగు ౭ ఇబ్రాహింఅలీఖాన్ ౮ సయ్యదు మహమ్మదలి ౯ ఉదెసింగు ౧౦ ఖాదిర్ రద్దాళ ౧౧ జవాద్ అలీఖాన్ ౧౨ గులాందస్తగీరు ౧౩ హైదర్ అలీఖాన్ ౧౪ షహాబ్‌జంగు ౧౫ లుత్ఫుద్దౌల ౧౬ ఎతిసాముల్ ముల్క్ ౧౭ షాజాహుజంగు ౧౮ ముస్లిహుల్ ముల్క్ ౧౯ అమ్జదుల్లాషా ౨౦ సయ్యద్ ఖాదిర్ షా ౨౧ అజ్మతుజంగు ౨౨ జామిన్ అలీఖాన్ ౨౩ వినాయక్ రావు ౨౪ ఆసమలీఖాన్ ౨౫ వలీహుద్ ఖాన్ ౨౬ సర్ఫరాజలీఖాన్ ౨౭ ముతవ్యరుల్ ముల్క్ ౨౮ హసనొద్దీన్ ఖాన్ ౨౯ హాజదలీఖా ౩౦ షహాబ్‌జంగు ౩౧ రఘోత్తమరావు ౩౨ గురుగుంట ౩౩ ఇమరొద్దీన్ ౩౪ జహాంగీరనిసాబేగం ౩౫ సుల్తాన్‌యార్జంగు ౩౬ ఫతే యార్జంగు ౩౭ బాజిరావు ౩౯ మర్రిరెడ్డి ౪౦ మబ్బాక్ ౪౧ నాలిబుల్ ముల్క్.

పైఇస్టేట్లన్నియు యాజమాన్యమునకు తీసికొనినప్పుడు క్లిష్టపరిస్థితియందుండెను. కోర్టువారు అప్పులుతీర్చి, వ్యవహారములు బాగుగనడిపి, నిలువచేసియిచ్చిరి.

ఆదాయము: నిలువ

నివేదిక కాలములో రు ౨౫,౬౨,౮౫౫ లనికరాదాయము వచ్చినది. అనగ గతసంవత్సరముకన్న రు ౮౫,౮౮౦ లు తక్కువ. ౧౯ ఇస్టేట్లు విడుదల చేయబడుటయు ౧౭ ఇస్టేట్ల ఆదాయము తగ్గుటయు దీనికి కారణములు ముఖ్యముగ వనపర్తి మర్రిరెడ్డి సురయ్యాజంగ్ ఇస్టేట్లఆదాయము తగ్గినది. భూమిశిస్తుబాకీవసూలు కష్టమగుటచే ఇద్దరు ప్రత్యేకాధికారులు నియమింపబడిరి కాని లాభము కనిపించనందున స్థానికాధికారులకే యాకార్యము నొప్పగించి ప్రత్యేకాధికారులు తొలగింపబడిరి.

ఇస్టేట్లు అన్నిటికిని వచ్చిన ఆదాయము మొత్తము రు ౨౫,౬౮,౮౫౫ లు కలసి రు ౨౬,౭౨,౨౮౧ లువ్యయమయ్యెను. గతవత్సరముకన్న వ్యయము హెచ్చుటకు కారణము సురయ్యాజంగ్ స్టేటుతరఫున ౪౨ వేలు వెచ్చించి వస్తుకర్ గట్టెపై రెండు క్రొత్తకారులు కొనబడినవి. కొందఱు వార్డుల వివాహములు జరిగినవి. కొందరు యూరోపుఖండమునకు పంపబడిరి. మొత్తముపై రు ౧౭౧౬౪౫౬ సంవత్సరాంతమున నిలువయుండెను. రూపాయలు నగదు నిలువయుంచుటకన్న ఏదోరూపమున నుంచుటకై నిశ్చయించుకొని ఇందులకై చాలవరకు నిలువధనము ఇన్వెస్టు చేయబడుచున్నది.

నిగ్రాని ఖర్చు

ఇస్టేటునిగ్రాని చేసినందున ఈశాఖకు రు ౩౯౮,౭౪౩ లు ఇస్టేట్ల ఆదాయమునుండి వచ్చినవి రు ౫౩౩౩౪౧ అధికారులు సిబ్బంది మున్నగువాని విషయములకు ఖర్చు అయినవి.

ఋణములు

సంవత్సరారంభమున ఈ శాఖకు రు ౧౩,౨౫,౬ ఋణము రావలసియుండెను. కాని రు ౨౭౮౯ లు వసూలైనవి

ఈ శాఖ ఇంపీరియల్ బ్యాంకునందు ఇస్టేట్లకు అప్పుగొనుటకు ౨౫ వేలు నిలువయుంచెను కాని ఈశాఖకు నిగ్రాని చేసినందులకు ఇస్టేట్లనుండివచ్చు ఆదాయమునుండి ౨౫ వేల ఖాతాపుంచి బ్యాంకు ఖాతాలోనిక్షేపించుటకు తీర్మానింపబడినది. నివేదికకాలమున శాఖతరఫునుండి రు ౨,౨౦౦ లు ఇన్వెస్టు చేయబడెను. దీనిచే మొత్తము రు ౩౯౬౦౦౧ ప్రస్తుతము. ఇండియా కౌ జాగీరాయిల కారేటునుండి రు ౬౦,౧౬౧ లు రావలసియున్నవి. ఈ మొత్తము వార్డులకై వెనుక సంవత్సరమునుండి రాబట్టుకొనుటకు తీర్మానింపబడినది. ఈశాఖనుండి ఆర్థిక శాఖకు రు ౭౦౦లను సదరు మహాసభవారికి రు ౩౫౦౦౦ లను చెల్లింపబడినవి ముందు సంవత్సరమునకు అనేకల ఆదాయముకన్న హెచ్చుగానుండి. గల ఇస్టేట్ల ఆదాయ వ్యయపట్టిక అర్థిక శాఖవారిచే అంగీకరింపబడవలయునని తీర్మానింపబడెను. దీనికన్న తక్కువ ఆదాయముగల ఇస్టేట్ల ఆదాయ వ్యయపట్టికను ఈశాఖవారే నిర్ణయింతురు.

సర్దారు జంగ్ ఇస్టేటు బాకీలు రు ౭౭౧౩-౧౩-౦ లు అపహరించి యుండెను న్యాయాధిపతి ఇతనికి ఒక్క సంవత్సర శిక్ష నొసంగెను, ముతహవ్వర్ ముల్క్ ఇస్టేటు వసూళ్ళకొరకు గుమాస్తా ౧౩౩ లు మననలు ఖాతాలు ఎసూలు చేసికొనిరి, ఇది విచారణ చేసి పైరవీ జీతములో ... లు తగ్గింపబడెను. పై మొత్తము రాబట్టుకొనుటకు ప్రతిసంవత్సరాంతమువారికొసగు జీతభాగమునుండి సగము తీసికొనుటకు తీర్మానింపబడినది,

సిబ్బంది

నివేదికా కాలమున ఈ శాఖయందు దిగువ సిబ్బంది యుండెను.

౧ నాజం ౧ డిప్యూటీ ఉద్దేజరు ౭ మదద్గారులు ౨ అబ్కారీ అధికారులు ౧ తాలూక్దారు ౧ సహాయ తాలూక్దారు ౧౫ తహసీల్దారులు ౧౨ నాయబు తహసీల్దారులు ౧ ముంతజిం ౨ దారోగాలు ౧ పైకట్టారు ౧౭ ఇంజినీరు ౧ ఓవర్సీరు ౨౪ గిర్దావరులు ౨౧౨ గుమాస్తాలు ౩౦౧ చప్రాసీలు మున్నగువారు మొత్తము ౫౮౩ ఉద్యోగులుండిరి వీరిలో నాజం కోర్టు ఆఫ్ వార్డ్సు కార్యాలయమున ఒకనాజం ఒక మదదుగారు ౬౨ గుమాస్తాలు ౩౩ చప్రాసీలు మున్నగువారు మొత్తము ౧౦౦ ఉద్యోగులు ఉన్నారు వీరందరికి ఈ శాఖను వచ్చు జీతము చాలినంతసేపే జీతము తీసుకొనుచున్నవి. ఇవిగాక ప్రతిస్టేటుకు ప్రత్యేక ఉద్యోగులు సైన్యము పోలీసు మున్నగునవి కలవు. వీరికై ఆయాస్టేటునుండే యివ్వబడును

పాఠశాలలు

ఈశాఖ యాజమాన్యమునందలి పాఠశాలలు కలవు. వీనిలో ౪౪ పాఠశాలలు ఇస్టేటునుండియు, ౩౪ విద్యాశాఖనుండియు నడుపబడుచున్నవి. వనపర్తి సురయ్యాజంగ్ ఇస్టేట్లలో ఒక ధ్యామిక పాఠశాల, బాలికాపాఠశాల స్థాపించుటకై తీర్మానింపబడినది. మాధ్యమిక పాఠశాలలిప్పుడు నడుపబడుచున్నవి. కాని సురయ్యాజంగు ఇస్టేటులో అధిక వ్యయము ఎటులను ౫ ప్రాథమిక పాఠశాలలు తొలగింపబడినవి. పై ౭౮ పాఠశాలలో ౪౧౬౨ బాలురు విద్య నభ్యసించుచున్నారు. మొత్తము విద్యకై రు ౭౯౬౮౭ లు వ్యయపరచబడినవి.

వార్డుల విద్య

సంవత్సరాంతమువరకు ౬౪ పురుషులు, ౪౭ స్త్రీలు, మొత్తము ౧౧౧ వార్డులుండిరి. వీరిలో ౪౧ పురుషులు, ౩౭ స్త్రీలు, జాగీర్దారుల కాలేజిలోను, జనానా కాలేజిలోను, విద్య నభ్యసించుచున్నారు. ౬ గురు స్టేటు పరిపాలనమునకు తరిబీతు అగుచున్నారు, కొందఱు ఇతర స్థలములలో ఉన్నతవిద్య నభ్యసించుచున్నారు. కొందఱు స్థానిక కళాశాలలోను, హైస్కూళ్లయందున్నారు.

క్రొత్త నిబంధనలు

కోర్టు ఆఫ్ వార్డ్సు అధికారులకు ఇస్టేటుపోలీసు ఆఫీసుల తనిఖీ చేయుట కధికారమొసగబడినది. కోర్టు ఆఫ్ వార్డ్సు నిబంధనలలో మార్పులుచేసి ప్రకటింపబడినది. అదెప్పుడు అబ్కారీ గుత్తాలు పట్టువారికై నియమావళి సిద్ధపరచబడినది. నాజంఅధికారము హెచ్చింపబడినది. స్త్రీవార్డుల మాటకై మహబూబియాపాఠశాల అధ్యక్షురాలు నియమింపబడిరి. ఇస్టేట్లయందు ఆరోగ్యము విద్య సంబంధించిన యేర్పాట్లు చేయబడినది. గౌరవ మేనేజరుల తొలగించుటకు తీర్మానించబడెను. ఈశాఖలో క్రొత్తమార్పులు చేయుటకు పూనుకొనబడినది,

---

వార్తలువ్రాయుటెట్లు?

[illegible]

[illegible]

[illegible]

[illegible]

బహీ ఖాతాలమీద చర్మపు పుట్టాలు!

[illegible]

[illegible]

సజ్జనులారా!

[illegible]

ఇట్లు
లాల్ జీ మెహ్రోత్రా కార్యదర్శి
జీవకారుణ్య ప్రచారక మండలి

వివిధవార్తలు

ఉత్తర చీనా జాతీయవాదుల విజయము

[illegible]

అంద్రూసుగారి ప్రచారము

[illegible]

ఢిల్లి మాసపత్రికపై నిర్బంధము

[illegible]

యాడ్కిలో పోలీసువారి తుపాకుల ప్రేల్పుట

[illegible]

పన్నుల నిరాకరణోద్యమము

[illegible]

మద్యపాన నిషేధము

[illegible]

ఆంధ్ర రాజకీయ ఖైదీలు

[illegible]

రౌండుటేబిలు సభా ప్రతినిధులు

రౌండుటేబిలు మహాసభకు కాన్ఫరెన్సుపక్షమున ౫ గురు ప్రతినిధులును, లిబరలుపక్షమున నలుగురు ప్రతినిధులును, [illegible] పక్షమున నలుగురు ప్రతినిధులును యేర్పరుపబడిరి. కార్యనిర్వహణమున కొందరును, ప్రముఖ [illegible] లకు ఇద్దరును, కాంగ్రెసు ప్రతినిధులకు కార్యదర్శులకు ౪ గురును, [illegible] యుండియూ ప్రతినిధుల పక్షమున ౩ గురును, సంస్థానాధిపతులు ౫ గురును, నియమింపబడిరి

గరళ సెక్షను ప్రయోగము

బందరు, గుడివాడ, బెజవాడ నగరములలో ఈ నెల ౧౭ వ తేదినుండి మూడునెలలవరకు ౧౪౪ సెక్షను ప్రయోగింపబడునని పోర్టుపెంటు జాస్టిసుల జీవములో ప్రకటింపబడెను.

కృష్ణకాంత మాలవ్యాగారికి శిక్ష

పండిత మాలవ్యాగారి ద్వితీయపుత్రుడును, అభ్యుదయ పత్రికా సంపాదకులునగు వీరికి ౧౪౪ సెక్షను ప్రకారము ఒకసంవత్సరము కఠినశిక్ష నొసగబడినది.

లాహోరు కుట్రకేసు తీర్పు

భగత్‌సింగు రాజగురు సుఖదేవుగార్లకు ఉరిశిక్ష నొసంగబడెను. కిషోరీలాల్ మహాబీరుసింగు శివ [illegible], సింహా [illegible] గయాప్రసాదు జయదేవు కమలనాధతివారిగార్లకు ప్రవాసశిక్ష యొసంగబడెను, కుందనలాల్ గారికి ఏడు సం॥ కఠిన శిక్షయూ ప్రేమదత్తుగారికి ౫ సం॥ కఠినశిక్షయు నొసంగబడినది. దేశరాజ అజయకుమారఘోషు సాన్యాల్ గార్లను విడుదలజేసిరి.

స్వాతంత్ర్యము

అమెరికాలోగల భారతజాతీయ మహాసభ అధ్యక్షు లగు శ్రీయుత సరేంద్రనాధఘోషు గారు భారతీయులు ఎట్టిదైనను గాని స్వాతంత్ర్యమును సంపాదించి తీరుదురని నుడివియున్నారు.

కాంగ్రెసు బులెటిన్ ప్రచురణము

బొంబాయియుద్ధసంఘమువారలను అరెస్టు చేయుటకై పోలీసువారికి వారంటులువచ్చినట్లు తెలిసి సంఘసభ్యులు కాంగ్రెసుగృహమునందు సంసిద్ధులైయుండిరి జయజయ ధ్వనులు మిన్నుముట్టుచుండగా వారలమధ్యనుండి పోలీసు అధికారులు కాంగ్రెసుగృహములో ప్రవేశించిరి అధ్యక్షు లగు [illegible] పండిత చందుసాహు ఉపాధ్యక్షులగు అబ్దుల్ రహమాన్ ఖాసిం కార్యదర్శులగు మోర్స్ మహ మ్మదు [illegible] బాబూరు కాంగ్రెసు బులెటిన్ సంపా దకులగు సరస్వతీచంద్ర మహారాజు పోలీసువారితో వెడలిరి, వీరిని గొనిపోవుటకై కాంగ్రెసుమోటారులు పుష్పమాలలచే అలంకరించుటచే యూరోపియను పోలీసువారు తమ మోటారు తెచ్చిరి.

తొమ్మిదవయుద్ధ సంఘసభ్యులను నాలుగవమాసమున శిక్ష జిల్లాన్యాయాధికారి [illegible] పోలీసువారలో డాక్టరున బంధోబస్తు చేసియుంచిరి తీర్పు వినిపించగనె పోలీసువారు నాయకుల అరెస్టుచేయులనన గొంపోయిరి నాయకులు నిర్బంధింపబడినను కాంగ్రెసు బులెటిన్ మాత్రము క్రమముగ వెలువడుచున్నది.

విమానధ్వంసము

ఆర్ ౧౦౧ సంఖ్యాకల విమానము హిందూదేశమునకు వచ్చుచుండగ ఫ్రాన్సుసమీపమునగల నొక పర్వతముతోడీ కొని ధ్వంసమయ్యెను. ఇందుగల ప్రయాణీకులలో ౪౮ గురు కాలుచు లైరి.

తుర్కీదేశపు విద్యాభివృద్ధి

తుర్కీదేశమునందు లాటిన్‌భాషవాడబడుటచే ఒక సంవత్సరమునందు ౭ లక్షల స్త్రీ పురుషులు విద్యావంతు లైరి ఈ సంవత్సరము ఇంతకన్న యెక్కువమంది విద్యావం తులగాగలరను నమ్మకము గలదు.

బొంబాయిస్త్రీల నిరసనము

బొంబాయినందు రెండువేల స్త్రీలు మహాత్ముని జన్మ దినోత్సవ సందర్భమున నొక గొప్ప యూరేగింపు జరిపిరి. ఇందు అన్నిజాతుల స్త్రీలు పాల్గొనిరి శ్రీమతులు లీలావతి మునిషి పెరిన్ కెప్టెన్ గార్లనాయకత్వమున యూరేగింపు జరిగెను. ఆజాదుమైదానమునందు గొప్పసభసమావేశ పరి చిరి: జాతీయగీతములతో సభ ప్రారంభమాయెను. దానికి బెహాలాగాదర్శ్యవతి [illegible] నడిపిరి.

భారతదేశ స్త్రీలు తమ [illegible] [illegible] యందే [illegible] మహాత్మునిఁ [illegible] రౌం డుటేబిల్ సభయందు [illegible] భారతదేశ [illegible]

నడలిన ప్రతినిధులు ప్రాతినిధ్యమువహించుటచే స్వాతంత్ర్యము లభింపజాలదు ఈసభకుబోవు ప్రతినిధులు భారతీయదేశమున కు ద్రోహము తలపెట్టినవారుగ నెంచబడుదురు.

ప్రభుత్వమువారు శాసనోల్లంఘనము యుడిగిపోవుచు న్నదని ప్రపంచమంతటచాటుచున్నారనియు వారు యిప్పుడు అణాచుచుయినానను మాచిసహో యుత్సాహమెంతగలదో తెలియగలదనియు మీరాబాయిరకన్యగారు నుడివిరి పలువు రు స్త్రీప్రముఖులు యుపన్యసించిన తరువాత తమాషాగ సభ ముగిసెను

కాశీవిద్యాలయముగ్రాంటు

కాశీహిందూ విద్యాలయమునకు ప్రభుత్వమువారు ప్రతిసంవత్సరము మూడులక్షలు గ్రాంటునొసగుచున్నారు ఈ మొత్తము గవర్నమెంటు నెలనెల యివ్వనిలిపియుంచెను. కాని యుదివరకు యివ్వలేదు

ముంగలి సాధువు

సంగారెడ్డిగ్రామమునందు ద్వారకానగరుని నొక చిన్న గ్రామమున ౩౬ సంవత్సరముల వయస్సుగల పలివి యను పేరుగల నొక మంగలి ఐదు సంవత్సరములనుండి అన్న పానములు లేక సాష్టాంగముగ పడుచు కన్నులు మూసుకొని ధ్యానము నిరోధించి పండుకొనియున్నాడు. ఎప్పుడైన యితడు నిద్రలో మాటాడగ యూచినవారెవ్వరు లేరు; అతని ఆరోగ్యము బాగుగ నున్నది.

ఇండూరు మహారాజాగారిపై దావా

బొంబాయి హైకోర్టు నందు పౌకాభాయి పండరీనాధరావు పూర్కరుగారు ఇండూరు మహారాజాగారిపై దావా ఖలుచేసిరి. ఆ రాజావారి కుమారుడు విశ్వస్తముగ నిలిచి ౧౧ సంవత్సరములు బంధించిరి ఈకోటవారిపుత్రుని వారికి బొంబాయినందుగల భవనమును కొంతాస్తిని పరిపరచుకొనుటకు దీని నష్టపరిహారార్థముగ రు ౨౩౪౦౦౦ లకు దావా తేబడినది కోర్టువారు విచారణనిమిత్తము [illegible] నియమించిరి

రౌండుటేబిల్ సభా నిరసనము

చెన్నపురియందు ఆక్టోబరు ౧ న జరిగిన పూర్వయు మంత్రి గనున్న ఆరోగ్యసామి మొదలియారు గారి అధ్యక్షతక్రింద జరిగిన సభయందు అన్యక్షులుపన్యసించుచు భారతదేశమునుండి యరిగెడి సభ్యులు ప్రజాప్రతినిధులు కారని నుడివిరి. రౌండు టేబిలు సభా సభ్యుల చర్యను నిరసించుచు తీర్మానము గావింపబడినది.

ఖైదీల నిరసన వ్రతము

సింధు హైదరాబాదు జైలులోని రాజకీయ ఖైదీలకు మంచి ఆహారమివ్వనందున ఆ జైలులోనున్న ఖైదీలందరును నిరసన దీక్షబూని యున్నారు,

చేతినూలు

కాశీయందు గాంధీజీ జన్మదినోత్సవమునాడు జరిగిన సభయందు ౧౧౫౦ మంది స్త్రీ పురుషులు చేతినూలు మహాత్మునికి కానుకగ నొసగుటకై ఇచ్చిరి.

లాహోరు అరెస్టులు

అక్టోబరు ౭ వ తేదిన లాహోరు నగరమున లాహోరు కుట్రకేసు తీర్పు ప్రకటింపబడనున్నదని వారి పటములతో స్థానిక దేశభక్తుల చిత్రములలో ప్రకటింపబడినది మునసిపాలిటీ వారలు దప్ప ఇతర వర్తకులును, విద్యార్థులును హర్తాలు సలిపిరి. కాలేజీలవద్ద పికెటింగు చేయబడెను ఇరువురు స్త్రీలను అరెస్టు చేయుటచే జనులు గుమిగూడిరి పోలీసువారు పావుగ్రా నిను నిలిచి యుండుటచే లాఠీ ప్రయోగించిరి పెక్కు విద్యార్థులకు గాయములు తగిలినవి ౭ గురు స్త్రీలును ౩౦ మంది విద్యార్థులును అరెస్టు చేయబడిరి

పండిత సుందరలాలుగారు

సంయుక్త రాష్ట్రములలో యుండుటచే వీరు విడుదల చేయబడిరి వీరి ఆరోగ్యము బాగుగలేనందున తమ [illegible] గాలో విశ్రాంతి నుందురు

దేశపాండ్యాగారు

కర్ణాటక నియంతలగు గంగాధరరావు దేశపాండ్యాగారు గురువారము దయాను విడుదల చేయబడిరి

రౌండు టేబిల్ సభా ప్రతినిధులు

రౌండు టేబిల్ సభా ప్రతినిధులు నాడు నేటు చేయుట్ట ముగిసినట్లెటువంటియొక్క యీ భారతదేశముయొక్క యూ ప్రతినిధులు కలిసి మొత్తము ౮౯ గురున్నారు. వీరిలో ౧౬ గురు స్థానిక నిధులు ౭౩ బ్రిటిషు ఇండియా ప్రతినిధులు గలరు.

H. E. H. The Nizam,s State Railway

మహోఘనతవహించిన నిజాంస్టేటు రైల్వే

ప్రకటన

ఆదాయము తగ్గుచున్నటచే మహోఘనత వహించిన నిజాంస్టేటు రైల్వేలో అక్టోబరు ౧౫ వ తేదినుండి దిగువ మార్పులు చేయబడును.—

పెద్దలైను

౪, ౪౭ నెంబరుల మిక్సుబండ్లు డోర్న కల్ సింగరేణికాలరిసు మధ్య నడచునవి ఆపివేయ బడును.

౭,౮ నెంబరుల పాసెంజరుబండ్లు డోర్నకల్లు బెజవాడమధ్య దిగువవేళల నడచును.—

	నెం ౮		నెం ౭
డోర్నకల్ పో ౯.౪౦		బెజవాడ పో ౧౮-౩౪	
బెజవాడ రా ౧౦.౧౯		డోర్నకల్ రా ౨౩-౨౭	

చిన్నలైను

౧౯, ౨౦ నెంబరుల లోకలుబండ్లు హైదరాబాదు (కాచిగూడెము) నిజామాబాదు మధ్య నడచునవి ఆపివేయబడును.

౨౧ అప్, ౧౬ డౌన్ పాసెంజరుబండ్లు ద్రోణాచలం మన్మాడు మధ్యనడచునవి గద్వాల నుండి పూర్ణాకు దిగువప్రకారము మార్చబడినవి

		౨౧ అప్
గద్వాల	రా	౧౪.౨౯.
	పో	౧౪.౩౭
మహబూబునగరు	రా	౧౭.౪౬
	పో	౧౮.౦౭
హైద్రాబాదు (కాచీగూడెము)	రా	౨౧.౨౦
	పో	౨౧.౩౪
సికింద్రాబాదు	రా	౨౧.౫౦
		౧౬ డౌన్
సికింద్రాబాదు	పో	౨.౭.౨౦
నిజామాబాదు	రా	౩.౧౭
	పో	౩.౪౪
పూర్ణా	రా	౮.౧౭
	పో	౯.౨౫

౧౫,౧౬ నెంబరుల డౌన్ పాసెంజరుబండ్లు గొడవల్లిలోను, బ్రాహ్మణపల్లిలోను నిలచును.

నెం ౧౮ డౌన్ ఎక్స్ప్రెస్ సికింద్రాబాదు నుండి ౧౮.౧౦ కి బదులు ౧౮.౦ కే బయలుదేర ను. ఇట్యాల్యలలో ౦.౯౭ కు నిలచును.

నెం ౨౭ డౌన్ పాసెంజరు కర్నూలు టౌను ౧౭.౧౬ కు చేరును. అక్కడినుండి దిగువవేళల ప్రకారము నడచును.

కర్నూలు టౌన్	పో ౨౦.౦
ద్రోణాచలం	రా ౨౩.౦౦

౭౬, ౭౮ నెంబరుల మిక్సుబండ్లు కర్నూలు టౌన్ ద్రోణాచలం మధ్య నడచునవి ఆపుదల చేయబడును.

చీఫ్ టాన్సు సుపరింటెండెంటు ఆఫీసు } (అనుమతిచే)
సికింద్రాబాదు } ఎచ్. ఇ. విలియమ్సు
౧౦—౧౦—౧౯౩౦ } చీఫ్‌టాన్స్పోర్టు సుపరింటెండెంటు

భువనగిరి తాలూకావారికి

భువనగిరి యందున్న ధర్మయ్యా ఆచార్యులు గారు మా పత్రికకు ఏజెంటుగా నియమింపబడిరి. క్రొత్త చందాదారులు వారికి చందాయొసగి రసీదు పొంది పత్రిక తెప్పించుకొనవచ్చును.

మేనేజరు.

గోలకొండపత్రిక
ప్రమోదూతనామ సం॥ ఆశ్వీజ బ॥ ౮
శనివారము

స్వదేశీలీగ్

స్వదేశవస్తువుల వాడుటకు ప్రోత్సాహ పరచుటకై శ్రీమతి సరోజినీదేవి పుత్రికారత్నములగు పద్మజా నాయుడుగారు ఇటీవల స్వదేశీలీగ్ అను నొక సంస్థను యేర్పాటుచేసిరి. ఈ సంస్థపక్షమున ఇంతవరకు రెండు బహిరంగసభలు జరిగినవి. వానిలో నిన్న ప్రొఫెసరు దు జరిగిన సభాచర్య స్థలాంతరమున ప్రకటించియున్నాము. అధ్యక్షులగు శ్రీమతి పిళ్లేగారు సూచించినట్లుల దేశోన్నతికై దేశీయ పరిశ్రమలభివృద్ధిజెందుటముఖ్యావసరము. ఇంతవరకే దేశమైనను దీని వినహా యుచ్ఛస్థితికి రానిలేదు. హామచ్ఛనవాయకు బొరెట్లోగారు వాక్రుచ్చినట్లుల మనము భారతదేశమునందలి ఇతర రాష్ట్రములకన్న అన్నివిధముల వెనుకబడి యున్నాము. విద్యయే శూన్యమైనపుడు ఇతర విషయాభివృద్ధి కలుగునని యెట్లు ఆశించగలము. నవాబు మిర్జామార్జంగ్ బహాదురు సూచించిన ప్రకారము దేశములో మెకాలేగారుఒక శతాబ్దముక్రింద నేర్పరచిన విద్యావిధానమునుమార్చి దేశమంతటను సాంకేతికపాఠశాలలు నెలకొల్పబడిన పిమ్మటనే మన దేశమునందు లభించు ముడివస్తువుల మన ముపయోగించుకొనగలుగుదుము. మన కవసరమగు వస్తువులు మనము తయారు చేసికొనగలము. అపుడే ఆర్థికరీత్యా మన మాతృదేశము విదేశీయుల యాధీనమునుండి విముక్తి జెందును. అపుడే మనదేశ సంపద దేశీయులకుపయోగపడును.

కాని ఇదియెట్లు సాధ్యమగును? తగువిద్య, అభిమానముల వలననే మన దేశములో లెక్కింతమంది సేవకులు బయలుదేరినారు. వారికెచట సేవకావృత్తి దొరకనందున అల్లలాడుచున్నారు. కనుక ముందు మనదేశమునకు వృత్తివిద్యలయందారితేరిన జను కావలసియున్నారు. ఇట్టివారిని సిద్ధపరచుటకు ప్రభుత్వమువారును ప్రజలును పూనుకొనినచో మనరాష్ట్రము సిరిసంపదలచే వర్ధిల్లింపగలదనుట తథ్యము.

పైన రాబోవు తరములగు విద్యార్థులకెట్టి విద్య గఱపవలయునో సూచించితిమి. కాని దీనితోపాటు ప్రస్తుతపౌరులగు వయోవృద్ధుల పైనకూడ నొక బాధ్యత గలదు. వీరు దేశమునందు తయారైన వస్తువుల నభిమానించవలయును. విదేశవస్తువులకన్న దేశీయవస్తువులు ప్రియమైనను దేశము కొఱకై వానినే కొని యుపయోగించ వలయును. కన్నులకింపుగా నుండునని తలంచి విదేశవస్తువుల కొని ఆర్థికదాస్యమున క్రుంగిపోరాదు. దాదాపు జీవితావసరములకు సంబంధించిన వస్తువులన్నియు స్వదేశమున లభ్యమగుచున్నవి. అట్టియెడ స్వదేశవస్తువులుకొనుటలోఒకకాని హెచ్చువ్యయమైనను దేశమునందు ఒకపూట తినువానికి, రెండుపూటలు ఆహారము దొరకునట్లు చేయుటకువీలగును

స్వదేశ ప్రేమయన ఇతర దేశముపై ద్వేషము కాదు. ఒక జాతికి నష్టము లేక ఇబ్బంది కలిగించుటకూడ కాదు. కాని ఇది దేశీయుల పోషించుటకును, దారిద్ర్యము,నిరుద్యోగము తొలగించుటకును, ప్రకృతి సంపదలనుండి లాభము పొందుటకును, మార్గమనవచ్చును. భారతదేశమువలెనే నిమ్నస్థితియందున్న దేశములు మొదట స్వదేశీ అభిమానము చేతనే తమ పరిశ్రమల పోషించుకొన గలిగినవి. భారతదేశమునుండి మేలైన చీని చీనాంబరములు పోవుకాలమున ఇంగ్లండునందు ప్రస్తుతము హిందూస్థానములో వలె ఎట్టి ఆటంకములులేకుండిన నేడు (బ్రిటను సముద్రముల రాణి Queen of the seas) యగుచుండెడిదా? భారతదేశమునందువలె అకాలమున ప్రభుత్వ మన్నివిధముల పరిశ్రమలకై సహాయపడకుండిన నేటివలె ఆంగ్లేయులు స్వేచ్ఛావాణిజ్యమనకై వాదించ గలిగియుండెడివారా? నాడు ఈస్టిండియా కంపెనీవారు కలకత్తా మున్నగు ప్రాంతములలో మన పరిశ్రామికుల నైపుణ్యతపై యసూయగలవారైయమానుషకృత్యములు చేయకుండిన ఇపుడు బ్రిటను మరలను తయారుచేయ కలుగుచుండెడిదా? నాటి ఆంగ్లేయులు వేసినపునాదులపై నేటి ప్రజలుభవనముల నిర్మించి సౌఖ్యములనుభవించుచున్నారు. మనలో దేశాభిమానముదయించినఅట్టిస్థితికి రాకుందుమా?

గత శతాబ్దములో ఈస్టు ఇండియా కంపెనీ వారివలె మనమిపుడు మన పరిశ్రమల పోషించుటకై చేయుట లేదు. ఆ పద్ధతులు యితర దేశీయులకు చెల్లునుగాని అహింసానిరతులగు భారతీయులకు తగవు. ఇపుడు స్వదేశప్రియులు రాజకీయములకును, స్వదేశీకిని ముడిపెట్టి లేనిపోని భావముల గల్పించి రచ్చకెక్కించవలదనియే ప్రభుత్వము వారిని గోరుచున్నారు. స్వదేశీ దీక్ష బూనుట ప్రభుత్వాధికారికైనను, అనధికారికైనను, ముఖ్య కర్తవ్యము. ఆచార్య ప్రఫుల్ల చంద్రరాయిగారు వాక్రుచ్చినట్లు ప్రతివ్యక్తి తాను స్వదేశీయనియు, తనమతము స్వదేశీయనియు,తలంచవలయును.అపుడే దేశమునకు ఆర్థికదాస్యవిముక్తియు, స్వాతంత్ర్యాసక్తియు మలమలమాడుచున్నవారికి భుక్తియు దేశమునకు శక్తియు కలుగును.

ఇక స్వదేశీ లీగుగూర్చి కొంతచెప్ప దలచితిమి ఈసంస్థ తాత్కాలికముగ గాకుండ చిరస్థాయిగ నుండునట్లు ప్రయత్నించవలెను. అనగా మనదేశము అన్నివస్తువులగూర్చి ఇతరులకు లోబడకుండ యగువరకు ఈసంస్థ పరిశ్రమల అభివృద్ధికిని వానియుపయోగించుటకును, ప్రోత్సాహ పరుచుచుండవలయును. ఇందుకుగాను వీరు ప్రస్తుత పరిస్థితులననుసరించి బ్రిటిష్ అడ్మినిస్ట్రేషను ఇలాకాలోని వివిధస్థలములందు కనీసము రెండువారములకైనను ఒక బహిరంగ సభ జరుపవలయును.ఇంతియగాక మనదేశము యొక్క పరిశ్రమల స్థితిగతులరసి ప్రస్తుతము పరిశ్రమలు త్వరగా అభివృద్ధి నొందవలయునో నిర్ణయించి ప్రభుత్వము వారికిని, ప్రజలకును, నివేదించ వలయును. అందుకై తగు ప్రచారము చేయవలయును. ఇట్లుజరిగినచో స్వదేశీలీగ్ వలన దేశమునకు లాభము సమకూరగలదు.

న్యాయవాదుల ఎన్నిక

న్యాయవాదుల ఎన్నికల వివరము లుగతసంచిక యందు ప్రకటించియుంటిమి. ఈ రెండు సంవత్సరముల కొఱకెన్నుకొనబడిన ప్రతినిధులగు మౌల్వీ ఖాజా అబ్దుల్ అజీజుసా॥ను పండిత గోపాలరావు గారిని, మేమభినందించుచున్నాము వీరికి పోటీగా ఎం. లక్ష్మీనరుసయ్యగారును, మౌల్వీ ఖలీలుజ్జమాన్ సా॥యు నిలచిరి. ఎ. లక్ష్మీనరుసయ్యగారికి గోపాలరావుగారికన్న ౨౨ సమ్మతులు తక్కువవచ్చినవి. అందుచే ఎన్నుకొనబడజాలకపోయిరి. లక్ష్మీనరుసయ్యగారు ఆంధ్రన్యాయవాదప్రముఖులలో నొకరు. సంస్కారప్రియులు. ఉత్సాహవంతులు ఇంతవరకు ఆంధ్రన్యాయవాదులెవరును మన శాసనసభకు ప్రతినిధులు కాలేదు. అందుచే వీరీ సంవత్సరము జయమొందెదరని ఆశించియుంటిమి. అల్పసంఖ్యాకులగు ఆంధ్ర న్యాయవాదులందఱును వచ్చి వీరి ప్రయత్నమునకు తోడ్పడియుండిన వీరుతప్పక జయమొందియుండెడివారే. అయినను వీరికృషి అభినందించదగినది వీరు ముందుతప్పక గెలుపొందెదరని నమ్ముచున్నాము.

మా చందాదారులకు

పత్రికలపై స్టాంపు విలువ హెచ్చించకూడదని పత్రికా సంపాదకుల మొఱ అరణ్యరోదన మయ్యెను. తపాలశాఖవారు అక్టోబరు ౧ తేదినుండి హెచ్చించియే విడిరి. కనుక ముందు ౩ పైసల టికెటు బదులు ౪ పైసల టికెటు పత్రిక కంటించవలయును. దీనివ్యయము హెచ్చినను మేమా భారము మా చందాదారులపై వేయదలంచలేదు. పూర్వమువలెనె ఏడురూపాయిల చందా గైకొందుము. అయినను చందాదారులు అధికమైనప్పుడు ప్రోత్సహించెదరని కోరెదము. స్థానిక ఉరుదూ పత్రికలవలె మాకు ప్రభుత్వ సహాయములేదు. చందాలోకూడ భేదములు లేవు. మేము ప్రజాసేవ చేయుచు ప్రజలపైననే ఆధారపడియున్నాము. చందాదారుల సంఖ్య హెచ్చినకొలది పత్రికను ఇంకను ఆకర్షణీయముగ చేయుటకును, పేజీలను హెచ్చించుటకును ప్రయత్నించెదము. కాన మా యుద్యమమునకు దేశీయులు తోడ్పడెదరని విశ్వసించెదము.

జవహరిలాలుగారు

వీరు సోమవారమునాడు విడుదల చేయబడుదురని తెలియుచున్నది

౧౦౦౦ ఖైదీల విడుదల

సంయుక్త రాష్ట్రములో ఈ నెలాఖరు వరకు ౧౦౦౦ ఖైదీలు విడుదల చేయబడెదరు. వీరందరు సత్యాగ్రహోద్యమమున పాల్గొనుటచే కారాగృహ మందుంచబడిరి.

బొంబాయిలో బహిరంగసభ

భగత్సింగుగారి కొసగిన మరణశిక్షను విరమించుటకై బొంబాయినగరమున బుధవారమునాడు సభ జరిగెను. వారి స్వార్థత్యాగమును మాతృదేశమునకు కల్పించిన సేవను స్మరించినారు. ప్రాణత్యాగముచేసైనను స్వాతంత్ర్యము లభించినచో దానికి మనము సిద్ధముగ నుండవలెనని వాక్రుచ్చిరి. సభ సుఖముగా ముగిసెను. ప్రభుత్వ చర్యను ఖండించిరి.

శేటబకూసినూభాయి ఆగమనము

ఇంగ్లండునందుండు పుస్తకము ప్రకటించిన శ్రేష్ఠ భోగమువారు నవంబరు మొదటి బొంబాయికి వచ్చిరి. వీరు భారతదేశములో ఏడువారములుండెదరు. వీరు గాంధీజీని దర్శించెదరు. [illegible] భారతదేశ [illegible] ప్రతినిధిత్వము వహించుటకు రమ్మని యాహ్వానించిరి.

స్థానిక వార్తలు

రెసిడెంటుగారు

గౌరవనీయులగు రెసిడెంటు కర్నల్ టి. ఎచ్. కీసు గారు రెసిడెంటు పదవిపై ఖాయపరుపబడిరి.

ఫిల్ము నిషేధము

ఒకానొక గారి యాగోరింపు ఫిల్ము రెడ్ డెవిల్సు యిలాకాలో నిషేధింపబడినది.

అతియాత్ అధ్యక్షులు

నవాబు రసూల్ యార్జంగు బహదూరు బొంబాయికి వెడలియున్నారు.

సహాయము

కీ. శే. మామిడ్రాజేశ సా॥ బంధువులకు అరుదేలను, వారి భార్యకు ౧౦౦ నెలవేతనమును నొసగుటకు ప్రభుత్వముగారాజ్ఞాపించిరి,

ప్లేగు రిపోర్టు

ఆజారు ౮ వ తేదిన సూర్త్ బజారు, లాలుదర్వాజలో ఒకొక్కరు వ్యాధిగ్రస్తులైరి. సూర్త్ బజారులో ఇరువురు మరణించిరి.

కాలమాన నివేదిక

ఆజారు ౨౫ వ తేది కంట్యుండువారమున పశ్చిమోత్తరమున తల రాష్ట్రమంతటను వర్షము కురిసినది. మొత్తము జోరుగా ౫౬ ఇంచులు, వర్షముచేసి కోయుచున్నారు, మహబూబునగరములో అనావృష్టిచేతను ఫసలుతగిలినది. మాగాణిలు విత్తుచున్నారు. గుల్బర్గా, నలగొండ, వరంగల్, ఆదిలాబాదు జిల్లాలలోని నాలుగు తాలూకాలలో పశువ్యాధి కలదు. గోధుమలు బియ్యము, జొన్నలు సగటున రూపాయికి ౫,౮౦ పౌను చొప్పున విక్రయింపబడినవి,

సత్యార్థప్రకాశము

స్వామీ దయానంద సరస్వతి విరచిత వేదాదివివిధ సచ్ఛాస్త్ర సమన్వితమగు సత్యార్థప్రకాశమను గ్రంథము తెలుగులో అచ్చగుచున్నది, కాని ఇదివరకు ప్రకటింపబడిన ప్రతులు పూర్తిగా విక్రయింపబడినవి, గ్రంథములో కొత్తకూర్పు ముద్రణ యందున్నది కావలసినవారు తమ్మునమ్మి ప్రకటింపబడువరకు నిరీక్షింతురు గాక!

ఇట్లు,
భూ. రాజరత్నాచార్యులు
ఆర్యసమాజము
దక్షిణ హైదరాబాదు

యాదవబోర్డింగు.

యాదవసామాజికులకు నొకబోర్డింగు స్థాపించుటకు ప్రయత్నములు జరుగుచున్నవి వీనికి అంది జేసి యాప్యము లొసగుటకు కొందరు ప్రముఖులు వాగ్దత్తమొసగిరి. ఇదివరకు రు ౫౦౦ ప్యములు వసూలయ్యెను.

(హెచ్. ఎస్.)

హైదరాబాదు రైతుసంఘము

షహరులో నొకసంఘము వాణిజ్యవ్యాపార వ్యవసాయశాఖ పక్షమున స్థాపింపబడును. దీని ప్రథమ సమావేశము ౨౫ వ ఆక్టోబరునాడు ౧౦-౩౦ గంటలకు జరుగును.

సుబ్బారావుగారు కీర్తిశేషులైరి

పసుపర్తి సుబ్బారావుగారు అనేకమాసములనుండి వ్యాధిగ్రస్తులై మొన్న సెంకండరాబాదు మధ్యాహ్నము మరణించిరి. వీరికిద్దరు కుమారులును, ఒక కుమార్తెయు కలరు వీరు పబ్లిక్ మహకమాలో పెద్ద ఉద్యోగులుగ నుండిరి.

ప్లేగు టీకాలు

సిందుబోజాలనుండి ఉస్మానియా కళాశాలయందు డా॥ గోరఖ్ నాథ్ గారు ప్రతిరోజు పదిమంది విద్యార్థులకు ప్లేగుటీకాలు వేయుచున్నారు.

మిస్ దాసు గుప్తగారు

కల్ కత్తా వారపత్రిక సంపాదకురాలగు మిస్ బి. దాసుగుప్తగారు ముల్కీవారముగాడ వచ్చి హైదరాబాదు మిత్రా సా॥ కృష్ణాదళము వచ్చినారు,

బాకరలీ సా॥

పూర్వము ఆబుకారీ మొదలగువానియందున్న బాకరలీ సా॥ మిరాసు మొదటి పనియందున్నారు.

స్వదేశీలీగు సమావేశము

పరిశ్రమలభివృద్ధిగాంచనిది దేశముచ్ఛ్రస్థితికి రాజాలదు.

దేశీయవస్తువుల ప్రాబల్యము పెంపొందింపవలయును.

ఈ సమావేశము ౪-౩౦ గంటలకు ప్రారంభమాయెను ఆరంభము శ్రీమతి పద్మజగారి యాజమాన్యమున సమావేశమయ్యెను థియేటరు తమపేతలచే నిండిపోయెను. అధ్యక్షురాలు తమ ప్రారంభోపన్యాసమును దిగువవిధముగ జెప్పెను.—

అధ్యక్షోపన్యాసము

నేను యుపన్యసించుట కొప్పుకొంటిని ఉపన్యసించుట నా స్వభావమునకు విరుద్ధము. ఈ రోజు ప్రసంగింపబోవువిషయము చార్కిదినమును జీవనోపాధి లేకుండుటవారికి హైగలదు. ఇంతుపై నాకు చాలయిష్టముగలదు. బ్రిటిషు హిందూ దేశమునందన్ని విధములగు యుద్యమములు నడుచుచున్నవి. ఇవి రాజకీయములే కానిండు లేక రాజకీయేతరములే కానిండు చాలకాలమునుండి భారతదేశము ఇతర జాతులకు స్థావర మొసగుచున్నది. వారు కొన్నిస్థలముల ఆక్రమించుకొనిరి, పూర్వకాలమున హిందూదేశపు పరిశ్రమలు యున్నతస్థితియందుండెను. కాని పదునెనిమిదవ శతాబ్దము నందు పశ్చిమజాతివారు హిందూదేశమునకు వచ్చినపిమ్మట యూరోపుదేశీయపరిశ్రమల అభివృద్ధికి నవ్వైపు నూతనపద్ధతు లవలంబించిరి. యంత్రనిర్మాణము గావింపబడెను, ఇప్పుడు హిందూదేశము తన స్థితికిరాగలిగి దేశీయపరిశ్రమల అభివృద్ధికి ప్రయత్నించుచున్నది

మన రాష్ట్రము యొక్క సమస్యలువేరు, మన రాష్ట్రము యొక్క పరిశ్రమలశాఖ బాగుగ పనిచేయుచున్నది, మన ప్రభుత్వమువారు పరిశ్రమల అభివృద్ధికై ప్రతివత్సరము ఒక లక్షరూపాయిల నొసగుచున్నారు, ఇచట పొందికలు చేయుట, కొగిదములు చేయుట, ఇత్తడిపాత్రలు చేయుట మొదలగు పని వృద్ధిచేయబడుచున్నది. ప్రభుత్వమువారు వీనికి సంబంధించిన విక్రయ సంఘముల నెలకొల్పుట కేర్పాటు చేయుచున్నారు,

ఈ స్వదేశీలీగు యుద్దేశము దేశీయపరిశ్రమలపై శ్రద్ధవహించి దేశీయ వస్తువులనే వాడుటయైయున్నది

కౌంటు

కౌంటు చేయుటకు సంబంధించిన పుస్తకములు ఈ నగరమునకు చేరినవని తెలియుచున్నది

క్రైజనసంఘ విరాళములు

౧ ఆలిజనాబు సురాబలి సా॥ నాంపల్లికి ఆరాజియాత్ ౨౫-౦-౦

౨ మ॥ రా॥ శ్రీ ఆర్ బాలకృష్ణారెడ్డిగారు మక్తేదారు చాకలపల్లె జటప్రోలు సంస్థానము ౬-౦-౦

మొత్తము ౩౧-౦-౦

మాసంఘమునకు విరాళముల నొసగెదమని వాగ్దత్తము చేసినదాతలు త్వరగా అంపించగలరని నమ్ముచున్నాము.

ఇట్లు,
పి. వి. రంగారెడ్డి సంయుక్త కార్యదర్శి

అభినందన సభ

నిన్న ఉదయం ౧౧ గం॥ ల కు నారాయణగూడయందు కొందరు యువకులు ఒక సభ సమావేశ పరచిరి అందు జాతీయమహాసభాధ్యక్షులగు పండిత జవాహర్ లాలు నెహ్రూగారిని చెరసాలనుండి విడుదల గావింపబడినందున అభినందించిరి.

హెచ్. ఎ.

నవాబు బసాలత్జా బహదూరు

వీరు గురువారమునాడు భూమ్యాదాయశాఖకువచ్చి కొన్ని దినముల యిచ్చటి ఇద్దరులో కొన్ని కేసులను వినిరి నేడు ఆర్థికశాఖను దర్శించిరి.

బేగంపేటలో హత్య

ఆజారు ౫ వ తేది సాయంత్రమున బేగంపేటలో ఒక గోలమాను తనభార్యను ఒకేపోటు పొడిచి చంపివేసెను, ఆ స్త్రీ ఆసుపత్రికి పోలీసువారుగొనిపోవుచుండ త్రోవలోనే చనిపోయెను,

పిమ్మట శ్రీయుత రామచంద్రరావుగారు బ్యారిస్టరట్లా గారు దిగువవిధముగ నుపన్యసించిరి.—

మన రాష్ట్రము యొక్క యీవత్సరము యాదాయవ్యయ పట్టికయందు ఎన్నోలక్షలు నిలువయున్నవని తెలియుచున్నది. మన రాష్ట్రకోశాగారము ఇతర రాష్ట్రముల వలెగాక ధనముచే విరాజిల్లుచున్నదని సంతసింపవలయునో లేక ఇతర రాష్ట్రములందు ధనములేకున్నను దేశీయపరిశ్రమల అభివృద్ధిబొందుచున్నవి, కాని మన రాష్ట్రము ధనము చేతులలోనున్నను దేశీయ పరిశ్రమాభివృద్ధి నశించుచున్నదని దుఃఖించవలయునో నాకు తెలియుటలేదు

విదేశములందలి ప్రజలకును దేశీయపరిశ్రమలందు అభివృద్ధిగాంచి తేజోవంతములై, ధనధాన్యములచే విరాజిల్లుచున్నవి. ఒకప్పుడు మన హిందూదేశముగూడ నటులనే విరాజిల్లుచు, అన్నిదేశములకు మిన్నయైయుండెను కాని యిప్పుడా స్థానమంతయు స్వప్నగతమైనది. ప్రతియొకదేశమును దేశీయపరిశ్రమలచేతనే యభివృద్ధిగాంచును, ఇటులనే యభివృద్ధిగాంచుచున్నవి కూడను. ఇక మనదేశము పూర్వపు ఔన్నత్యమునదలంచుకొని పరితపించుచు, ప్రస్తుతము ధనధాన్యములు లేనందున కట్టుబట్టలేక దుఃఖించుచున్నది. వీనూటిలో కోటిజనవంతులు యున్నను, వారు స్వప్రయోజనపరులైయున్నారు. కాని పేదల మొరలవినుటలేదు ప్రస్తుతము స్వరాజ్యము గావలయునని ప్రభుత్వముతో కలహించుచున్నారు కాని నా యభిప్రాయములో స్వరాజ్యముండినను లేకున్నను దేశము ధనసంపదలచే సౌభాగ్యాంబుధిని ఓలలాడినచో మనకు స్వరాజ్యము లభించినట్లేను దేశము ధనసంపదల చతులమాగిన స్వరాజ్యము తనంతట దానె లభింపగలదు. ఈ ధనసంపదలు చేకూరుటకు మనదేశమునందు దేశీయపరిశ్రమ అభివృద్ధిబొందవలయును. ఇతరుల సొమ్ము దినుచుండుటకు యెవరి మాటవక్కర లేదంచునటులుగా నుండవలయును. గావున మన ప్రభుత్వమువారును, మనమును పేదదేశీయపరిశ్రమాభివృద్ధికై పాటుపడవలయును. మనము ఒకరిపై నాధారపడియుండరాదు ఈ పట్టణమునందు ప్లేగు లేక ఇతరవ్యాధులు ప్రబలిన ప్రజలు ఈ వ్యాధిచేతప్పక మనము మరణింతుమని నిరాశజెందుదురే కాని దాని నివారణకై ప్రయత్నింపరు. లేక మన రక్షణభారము వహించిన ప్రభుత్వముగూడ పట్టి భారము వహింపరు, ఇట్లు మనము నిరక్షరులమయి తత్వవేదులమయి యుండుటచేతనే మనకటిగలపడెను. కావున ముందు జాగరత్తపడి దేశీయ పరిశ్రమాభివృద్ధికిని దేశ సౌభాగ్యాభివృద్ధికి నిరంతరము కృషిసలిపెదరని నమ్ముచున్నాను

పిమ్మట పండిత మాడపాటి హనుమంతరావుగారు తమయుపన్యాసమునందు తమపూర్వ అనుభవము, ఉపదేశపుల నవలంబించి యుపన్యాసముగ నిచ్చుచు దేశమునందు విద్యావేత్తలును విద్యావంతులును లెక్కలేనంతమంది కలరనియు విద్యావంతులగువారు సామాన్యముగదర్జనులై, యేపనియు చేయగల స్థితిలో లేకున్నారనియు ఇక విద్యనార్జించినవారు దేశీయపరిశ్రమ ప్రవృత్తి నెరుగక యేమిచేయ నాకంక్షపాటుపడు చున్నారనియు, ఉదాహరణమునకు ఒకరిని చూపుచు కొందరుమంది శ్రీయుత బి. ఎ ఎల్ ఎల్. బి. పాసైనవారు గలరనియు, వీరు తమ జీవనోపాయములేక నౌకరి దొరకక పరితపించు చున్నారనియు, ఇట్టి వీరు దేశీయపరిశ్రమయే యెరిగియున్న ఎంతయభివృద్ధిగాంచుదురో తెలియదనియు. గత జనాభాలెక్కలలో లక్షలప్రజలు విదేశములకేగిరని తెలియుచున్నదనియు, దీనికి కారణము జీవనోపాయము లభింపకుండుటయేయనియు. కావున మన దేశమునందు దేశీయపరిశ్రమాభివృద్ధి గావలయుననియు. ఇందుకు మనము నిరంతరము పాటుపడవలయుననియు వక్కాణించిరి.

పిమ్మట మొహమ్మదు వారపత్రిక సంపాదకులగు నవాబ్ నొజ్జా సా॥ బి. ఎ. ఎల్. ఎల్. బి. కొందరు ప్రముఖులు దేశదారిద్ర్యమును తొలగించుటకు దానమొసగ వలయునని అభిప్రాయ మొసగిరనియు, వినుటచే భైక్షుకవృత్తి ప్రజల దేశదారిద్ర్యమునకు మరింత మూలకారణ మయ్యెననియు, కొందరు స్వతంత్రవృత్తుల చేయవలయునని సంకల్పించుకొని న్యాయవాద, వైద్యవృత్తులవలంబించిరనియు నింకనుచేశకులు దర్శింపమంతయు వారికేలేదను ఇదియు దారిద్ర్యమునకే హేతువయ్యెననియు ఇక దారిద్ర్యవినాశనమునకు దేశీయపరిశ్రమాభివృద్ధియే గావలయుననియు గంభీరోపన్యాస మొసగిరి.

పిమ్మట సిటికాలేజీటీచరులగు అక్కిరాజుమగారు తెనుగుభాషయందు దేశీయ పరిశ్రమాభివృద్ధికరములగు విషయములను విపులముగా చెప్పిరి, కామ సూర్యనారాయణగారు ఉత్సాహపూరితమగు గీతములపాడిరి. అధ్యక్షురాలి ఉపసంహారవాక్యముల పిమ్మట పండిత శ్రీనివాసశర్మగారు తమ కృతజ్ఞతాభివందనములు సమర్పించిరి సభ ౭ గంటలకు జయప్రదముగ ముగిసెను.

(హెచ్. ఎస్. ఆర్. ఆర్.)

ఉపోద్ఘాత ప్రపంచము:—రాజకీయములు—రాజద్రోహము—భగీరథ ప్రయత్నము—సూచన—

అపురూప విశ్వవిద్యాలయము—మేలుకలుగలేదా!

రాజకీయములని యుచ్చరించినంతనే మన ప్రభుత్వాధికారులు భయమొందెదరు. ఒక దేశ మల్లకల్లోలమైనపుడు ఆదేశముయొక్క ఉన్నతాధికారులెట్టి అభిప్రాయములు కలిగియుందురో అదే విధముగ మన యున్నతాధికారులుగూడ నుందురు. మనరాష్ట్రములోనున్న అధికారులందఱును ఇట్టివారేయని నా అభిప్రాయము గాదు. కొందరైనను లేకపోలేదని నాయూహ. ఇట్టి తరగతికి జెందినవారు "రాజకీయము" అను పదమును తమ వ్రాతలలోకాని, ఇతరుల వ్రాతలలోకాని, మాటలలోకాని, యెంత మాత్రము ప్రయోగించరు. ఏలయన ఇట్లు చేయుట శిక్షాస్మృతి ప్రకారమొక గొప్పనేరమని వారియభిప్రాయము.

* * *

దీనియర్థము

ఇట్టివారి యభిప్రాయము సరియైనదా? నిజముగ రాజకీయములు రాజద్రోహము క్రిందికి వచ్చునా? లేనిచో రాజకీయములనిన భయమేల? రాజ్యమునకు సంబంధించిన పరిపాలనా వ్యవహారములు, దాని పద్ధతులును, చట్టములును, నిబంధనలును, రాజకీయముల క్రిందికి వచ్చును. ఒకని మనరాష్ట్రముయొక్క పరిపాలనా విధానము అనగా ఇచట యేయే ప్రభుత్వశాఖలుగలవో అధికారుల ధర్మములేవియో యుపన్యసించిన అది రాజకీయ విషయోపన్యాసమనబడును. ఇందు పురపారిశుధ్యసంఘములును, లోకలు బోర్డులును ప్రభుత్వమువారి వ్యవసాయ, వాణిజ్య, పరిశ్రామిక పరపతి సంఘముల వ్యవహారములుకూడ రాజకీయములక్రిందికే వచ్చును. ఒక్కమాటలో మనుజుని జీవయాత్రగడుపుటకు రాజకీయములత్యవసరము లని చెప్పవచ్చును.

* * * *

రాజ ద్రోహము

రాజకీయములకును రాజ్యద్రోహమునకును భూమ్యాకాశ భేదము గలదు. ఇచట రాజకీయ విషయములను కొందరు రాజ్యద్రోహకరములుగ భావించుచున్నారు. ప్రభువు లేక ప్రభుత్వముయెడ ద్వేషబుద్ధి కలిగియుండి వ్రాతమూలమునను మాటలలోను, భావములోన, క్రియలోను,నారివ్యతిరేకముగ ప్రవర్తించినచో రాజద్రోహమనబడును. ఈ దశాబ్దమునుండి బ్రిటిష్ ఇండియాలో శిక్షాస్మృతియందలి కొన్ని సెక్షనులనురాజద్రోహము క్రిందికిచేర్చిరి. ఇటీవల కొన్ని ఆర్డినెన్సులుకూడ జారీచేయబడినవి కదా! పైన వ్రాసినట్లు దేశమునకు హానికలిగించు నట్టి కార్యములుచేసిన అవిరాజ ద్రోహములుగ పరిగణింపబడును.

* * * *

ఇక్కడమాత్రము.

మనరాష్ట్రములో నింతవరకు అట్టి యుద్యమములు బయలుదేరలేదు. అయినను ప్రభుత్వమువారు కొన్ని సంవత్సరములక్రింద రాజకీయ సమావేశములు ప్రభువుగారి ఆజ్ఞలేనిది చేయరాదని ప్రకటించిరి. ప్రజల వాక్స్వాతంత్ర్యమరికట్టుటకిది ప్రథమసోపానమని చెప్పవచ్చును. ఈఫర్మాను జారీచేయబడిన పిమ్మట జిల్లాలలో పోలీసువారెన్నియో విద్యావిషయిక సభలనుఆపివేసిరి. వారు ప్రయత్నించి గతసంవత్సరము ఎట్టి సభలైనను జిల్లాలలో తాలుకదారు ఆజ్ఞలేనిదియు నగరములో కొత్వాలు ఆజ్ఞలేనిదియు చేయరాదని నొక గష్తీని ప్రకటింపజేసిరి.

* * * *

భగీరథ ప్రయత్నము

జరుగుచున్నదేమి? ప్రజలు సభలుజరుపవలయునన్న ఎన్నియో ఇబ్బందులకు లోనగుచున్నారు. సభలనుమతికై భగీరథ ప్రయత్నము జేయవలసి వచ్చుచున్నది. అయినను కొన్ని సభలకు అనుజ్ఞ లభించుటలేదు. మొన్ననే నల్లగొండయందు విద్యార్థి సంఘమువారు గాంధీ జన్మ దినోత్సవ సందర్భమున సభజేయుదుమని దరుఖాస్తు పెట్టుకొనిరి. ఇది రాజకీయమని తలంచి నాజోలు అవ్వలు తాలుకదారుగారు అనుమతి నొసంగలేదు. గుల్బర్గాలో శీలకు వర్ధంతి రోజున సభ కనుజ్ఞ ప్రసాదింపబడలేదు. అసలీ రాష్ట్రమున నలుగురు సమావేశమగుటయే దుర్లభము. సమావేశమగుటకు సిద్ధమగుచో ఆజ్ఞ దొరకుట అంతకన్న దుర్లభము.

* * * *

సూచన

ఒక విషయము మాత్రమిచట విశదీకరించకున్న నా కర్తవ్యము పూర్తికాజాలదు. అధికారులు రాజకీయములగూర్చి ఇంతకట్టుదిట్టములు చేయుచున్నపుడు ఇంకొకటికూడ చేసిన బాగుండును. మన కళాశాలలలో రాజకీయముల గూర్చి బి. ఎ. ఎం. ఏ. తరగతులలో చరిత్రగూపు తీసికొనినవారికి బోధించెదరు. ఇట్లు అచట బోధించుటచేతనే విద్యార్థులు కాలేజీలనుండి వెడలిన పిమ్మట తాము నేర్చికొనిన విషయములను తమ చుట్టుపట్టు జరుగుచున్న విషయములతో బోల్చి చూచి లోపములు గనిపించగానే వానిగూర్చి మాట్లాడుటకో, వ్రాయుటకో పూనికొనెదరు. కనుక ఇట్టి అభిప్రాయములు మన విద్యార్థులలో కలుగకుండ దానికి సంబంధించిన విషయములనే బోధించకుందునట్లు ఏర్పాటుచేయుట మేలు.

అపురూప విశ్వవిద్యాలయము

ఉస్మానియా విశ్వవిద్యాలయమున కిపుడు పదింట శనియున్నట్లు తోచుచున్నది. జ్యోతిష్కులీవిషయమున నిర్ధారణ చేయవలయును. కారణమేమన విశ్వవిద్యాలయము వారు దీని ప్రఖ్యాతి చేయుటకెట్లు ప్రయత్నించుచున్నారో అట్లు విమర్శనలకు పాలగుచున్నది. కొందఱు విద్యావిధానము దేశమునందలి అధిక సంఖ్యాకులకు హానికరమని నుడివెదరు. కొందఱు భాషాంతరీకరణశాఖపై అవసరముకన్న హెచ్చు వ్యయపరచి యుపయోగపడని గ్రంథముల సిద్ధపరచుచున్నారని చెప్పుదురు. మఱి కొందఱు నిరుద్యోగుల సిద్ధపరచుచున్నదని వగచుచున్నారు. ఈవిధముగ ఈ విశ్వవిద్యాలయము గూర్చి పలువిధములైన అభిప్రాయములు గలవు.

* * * *

అయిననునేమి?

ప్రభుత్వమువారు దీనిని చిరస్థాయిగాజేయదలచి ౭౦ లక్షలు వెచ్చించి సుందరమైన భవనములు కట్టించనున్నారు. భవనముల ప్లానులకై ఇరువురు ఇంజనీరులు బయలుదేరిరి. అడ్డికిమెట్టునందు విశాలప్రదేశము దీనికై యేర్పాటు చేయబడినది ఇక ఇంజనీరులు వచ్చుటయే ఆలస్యము కలదు. విశాలమైన అందమైన భవనములు నిర్మింపబడును. విశ్వవిద్యాలయమువలన ప్రజలలో విద్య వ్యాపించకున్నను, దేశమంధకార బంధురమైయున్నను, ఇతరరాష్ట్రముల నుండి వచ్చుచూచు ప్రముఖులకు కళాశాల భవనములైనను ప్రపంచములో అసమానమైనవిగ గన్పట్టగూడదా? కనుకనే యుదారస్వభావముగలవారును విద్యాప్రియులును అగు ప్రభుత్వమువారీ కార్యమునకు పూనికొనిరి.

* * * *

మేలు కలుగలేదా?

ఉస్మానియా విశ్వవిద్యాలయము వలన విద్యాధికులసంఖ్య హెచ్చినదని ఘంటాపథముగ చెప్పగలను. జిల్లాలలో కాకున్నను నగరములోనైనను ప్రతివీధికొకరిద్దరు పట్టభద్రులు కలరు. కొందఱు పత్రికాసంపాదకులు బయలుదేరిరి. ఈసంవత్సరము జరుగనున్న జనాభా లెక్కల వలన ఈ విశ్వవిద్యాలయమున విద్యాభివృద్ధియేమయ్యెనో తెలియగలదు. రాష్ట్రమునందలి అధిక సంఖ్యాకులు చాల లాభము పొందకున్నను స్వల్పసంఖ్యాకులు మాత్రము పూర్తిగలాభము పొందిరి. ఉస్మానియా విశ్వవిద్యాలయముచే ముసల్మాను సోదరులకు లెక్కలు ఇతరవిషయములవలనే సులభమయ్యెను. లెక్కలలో మాకు సాటిలేరని విర్రవీగుచున్న బ్రాహ్మణులకు తల వంపులగుచున్నవి. ఇదియుంతయు యీవిశ్వవిద్యాలయమున కలిగిన మేలేకదా!

* * * *

భారతదేశము: అధినివేశ ప్రతిపత్తి ఆవశ్యకత

అధినివేశ ప్రతిపత్తి గోరుట సామ్రాజ్యము యొక్క మేలు కొఱకే

ప్రస్తుతము బ్రిటిషు ప్రభుత్వము ౧౨౪.౮౨ కోట్ల ఆదాయమునుండి 3½ లక్షలు వ్యవసాయమునకు మొత్తమాదాయములో ప్రతిశతి 33½ ను, విద్యకై ప్రతివ్యక్తికి ౯ పాయిలును వ్యయపరచుచున్నది

ప్రజాహితకార్యములకై రైతులపై పన్నుల భారము వేయుట పాడిగాదు. వారిదివరకే దరిద్రులై యున్నారు. దేశమభివృద్ధి జెందవలయునన్న మెకాలే విద్యా విధానమును రద్దుచేయ వలయును.

(నవాబు మిర్జాయార్జంగ్ బహాదరు ప్రధాన న్యాయమూర్తులు)

అధినివేశ ప్రతిపత్తి కోరుటకు రెండవకారణము ప్రస్తుత ఆర్థిక పరిస్థితు లనుసరించి ఎన్నటికైనను దేశ మభివృద్ధి జెందకుండుటయే. ఆంగ్లేయులు స్వహస్తాలతో నెంత ప్రయత్నించినను ఇది సాధ్యపడదు. ఏలన పరిపాలనా వ్యయము అధికముగ నున్నది. అందుచే ప్రజాహిత కార్యములకు డబ్బు మిగులుటలేదు. దిగువ అంకెలు సైమన్ నివేదికకనుబంధముగ నున్న లైటన్ రిపోర్టునుండి గైకొనబడినవి. కేంద్ర ప్రభుత్వాదాయము ౧౩౦.౨౩ కోట్లు అందునుండి పతిశతి ౬౨½ సైన్యముకై వ్యయము చేయబడుచున్నది రాష్ట్రముల ఆదాయముపై ఆదాయముతో కలిపిన మొత్తము ఆదాయము ౧౨౪.౮౨ కోట్లగును. సైన్యము ఖర్చు ఈ ఆదాయమునకు వేసి చూచిన ప్రతిశతి ౩౧½ యగును. వ్యవసాయము వలననే ప్రభుత్వమునకు హెచ్చు ఆదాయము వచ్చుచున్నను వ్యవసాయాభివృద్ధికై మూడున్నర లక్షలు మాత్రమే వ్యయపరచబడుచున్నది. వ్యయమునందు ప్రతిసంవత్సరము హెచ్చగుచుండ ప్రజాహిత కార్యములకై ధనముండునా? బ్రిటనులో విద్యకై ప్రతివ్యక్తికి ౨ పౌన్లు ౧౫ షిల్లింగులు (దాదాపు రు ౪౦ లు) వెచ్చింపబడును: కాని భారతదేశములో ౯ పైసలు (౯ పాయిల) కన్న తక్కువ వ్యయపరచబడును. భారతదేశమున పురుషులలో ప్రతిశతి ౧౪.౪ గురును స్త్రీలలో ౨ రును మాత్రమే గలరు. ప్రతిశతి ౧౫౦ శిశువులు పసితనములోనే చనిపోవుచున్నారు. లక్షలకొలది గ్రామవాసులకు ఆసుపత్రియనగ నేమియో తెలియదు. గ్రామముల పారిశుద్ధ్యస్థితి ఒక శతాబ్దముక్రింద నున్న మాదిరియే యున్నది. మిస్ మేయోకు ఒక శతాబ్దము బ్రిటిషు పరిపాలన పిమ్మట అన్ని విషయములు విమర్శింపబడ దొరికినవి. పరిశ్రమలకై మనకు ధనములేదు. రైల్వేలు దేశమంతటను గలవుకాని ఒక ఇంజను మనము తయారు చేయరాదు. ఒక మోటారైనను చేయుటకు శక్తిలేదు. మనల ఈవిధముగ నిరుపేదల జేయవలయునని బ్రిటిషువారి తలంపుగాదు. నిజమేమనగా ఇట్టి విషయములకై వ్యయపరచుటకు ధనములేదు. దేశమును చక్కగా పాలించుట యొక విషయము. దేశ ఆర్థికస్థితి చక్కబరచి ధనము సమకూర్చుట మరియొక విషయము.

సైమన్ కమిష్నరు లీవిషయము నంగీకరించుచున్నారు. కాని వారు సైనికవ్యయము తగ్గించజాలక ప్రజాహితకార్యములకై దేశముపై క్రొత్త పన్నులవేయుటకు సూచించిరి. ఇంతవరకే పన్నుల భారముచే క్రుంగిపోవుచున్న భారతీయులు క్రొత్త పన్నులీయ్యగలరా? బ్రిటనులో ప్రతివ్యక్తి ఆదాయము ౧౧౦ పౌండ్లు (రు ౧౫౦౦ లు) కాని భారతీయుని ఆదాయము ౭ పౌండ్లు (రు ౯౦ లు) కనుక ఇట్టి స్వల్పాదాయముగల ప్రజలు క్రొత్త పన్నులు చెల్లించుట కశక్తులు. సైమన్ నివేదికయందు రైతులనుండి భూమిశిస్తుగాక ఆదాయము పన్ను (Tneome Tax) కూడ వసూలుచేయవలయునని సూచింపబడినది. కమిష్నరులు తలంచినటుల ఇది సులభకార్యముకాదు. వీరు రైతు భూమ్యాదాయమునుండి ప్రతిశతి ౪౦ ప్రభుత్వమునకు చెల్లించుచున్నారనియు, మిగత ౬౦ మిగులుచున్నదనియు, అభిప్రాయపడిరి కనుకనే వారు రైతులనుండి ఆదాయపు పన్నుగూడ వసూలుచేయుటకు సూచించియున్నారు. కాని రైతులుచెల్లించు ఇతరపన్నులగూర్చి ఆలోచించలేదు. ఇది ప్రతిశతి ౧౦ వరకుగలదు. ఇంతియ కాక వ్యవసాయపుఖర్చు లెన్నియోగలవు. రైతులే కాని, జమీందారులేకాని, ఋణగ్రస్తులై యున్నారు. రైతులకు తిండికిదొరకుటకే దుర్లభమని నాకుదెలియును. భారతదేశమునకును బ్రిటనుకును చాల తారతమ్యముగలదు. బ్రిటనులో అధిక సంఖ్యాకులు పట్టణములయందు నివసించెదరు. కాని భారతదేశములో అధికసంఖ్యాకులు పల్లెలయందుండెదరు. రైతులు బీదవారు కనుక మధ్యస్థులగు జమీందారులవద్దనైనను వ్యవసాయాభివృద్ధికై వెచ్చించుటకుతగు మూలధనముండవలయును. బ్రిటనలో వ్యవసాయముకన్న ఇతర వృత్తులలోనే అధికాదాయము వచ్చును. కాని భారతదేశములో అట్లుగాదు. కనుక భారతదేశములో కృషివలన హెచ్చుఫలితము కలుగునట్లు ప్రభుత్వమువారు ప్రయత్నించవలయును. ఈ విషయమున భారతదేశములో కాక మేలైన వ్యవసాయ కళాశాలయైనను లేదు. దేశమంతటను వ్యవసాయ పాఠశాలలును, కళాశాలలును, నుండవలయును. ప్రతి తాలుకా ప్రధానస్థలమునందు నొక వ్యవసాయపాఠశాల, దానికి దానికి సంబంధించిన గ్రంథాలయము, ప్రదర్శనము (Museum) నుండవలయును. ఇపుడు ఒక శతాబ్దముక్రింద నిర్ణయింపబడిన మెకాలె విద్యావిధానమున మార్పు చేయవలయునను. ఇపుడు వృత్తి విద్యలు గరపు పాఠశాలల దేశమంతట స్థాపింపవలయును. నిరుద్యోగసమస్య మనమే మన పద్ధతిపై పరిష్కరించవలయును. మన దేశమునగల ముడిపదార్థముల, ఇతరమార్గములనుండి మనము లాభము పొందవలయును. ఇవియన్నియు ప్రస్తుతఆదాయవ్యయ పట్టికవలన సాధ్యమగునా? ఆంగ్లేయాధికారుల వేతనము తగ్గించవలయును. మన కవసరమున్నవారిని జపానుదేశమునందువలె మనకు సహాయపడునట్లు నియమించవలయును కాని మనపై అధికారము చలాయించుటకుగాదు. సైన్యము, ఇతర శాఖలయందు భారతీయులు నియమించినకొలది ధనము ప్రజాహితకార్యములకై మిగిలిపోవును. అధినివేశ ప్రతిపత్తియును, ధనమును, నొసంగిన జపానువలె ౨౫ సంవత్సరములలో అభివృద్ధి జెందును. తుర్కీ దేశము గత ౫ సంవత్సరములలో చేసినట్లు చేయగలుగును. సాంఘికాభివృద్ధికూడ జరుగగలదు. సంఘసంస్కారముగూర్చి బ్రిటిషు వారికి అభిమానముకలదు. కాని ౫ వేల మైళ్ల దూరమునుండి వచ్చినవారికి దేశప్రజలపై పలుకుబడియుండజాలదు. ట్రస్టీలకు మనకై పాటుబడుటకు తగిన వ్యవధియుండదు. భారతీయులే తమ జాతీయ సమస్యలను పరిష్కార మొనర్పగలుగుదురు. వివాహాబిల్లును ఒక బాసుమాత్రమే చేయగలుగును. వక్ఫుబిల్లును ఒక జన్నానే చేయగలడు. శారదాబిల్లును ఒక శారదామాత్రమే నిర్మింపగలడు. ఒక గాంధీమాత్రమే కుల కట్టుదిట్టములను నిర్మూలించగలడు. మిస్ మేయో గ్రంథములోని విషయములు భారతీయులకే బాగుగ తెలియును. కనుక ఆర్థిక, సాంఘికసమస్యలు భారతీయులవలననే పరిష్కరింపబడగలవు. ఇది. అధినివేశ ప్రతిపత్తి త్వరలో నిచ్చిననే సాధ్యమగును

బ్రిటిషువారు భారతదేశమును తమ దేశమునందలి నిరుద్యోగుల పోషించుట కొఱకేకాక తమ జాతి ఆర్థిక స్థితి బాగు పరచుటకు పాలించుచున్నారు. ఏలయన భారతదేశము క్రయ విక్రయములకు మంచి మార్కెట్టు; భారత దేశమునకధినివేశ ప్రతిపత్తి లభించినచో ఇప్పటికన్న హెచ్చు సహాయము బ్రిటనుకు చేయకలుగునా! ఇప్పటికన్న ముందు దేశము సంపదతో తులతూగిన హెచ్చు సహాయము చేయగలదని నాయాశయము. వ్యయములు తగ్గి ప్రజాహిత వ్యవహారములకై హెచ్చు మొత్తములు మిగిలిన ముందు భారతదేశము బ్రిటిషు సామ్రాజ్యములో నొక మణిగా నుండగలదు. బహిష్కారోద్యమము మిప్పటివలె కొనసాగుచుండిన ఈదేశము కృతఘ్నురాలుగ నెంచబడును.

అధినివేశ ప్రతిపత్తి నొసగుట సామ్రాజ్య మేలునకే

భారత దేశమున కధినివేశ ప్రతిపత్తి నొసగవలయుననుట బ్రిటిషు సామ్రాజ్య మేలుకొఱకే యూరోపు జాతులన్నియు అభివృద్ధి చెందినవి. ప్రాగ్దేశములకు తమ ప్రాచీన చరిత్రపైననే గౌరవము గలదు, ప్రాచ్య దేశములు ప్రకృతిశాస్త్రములను తెలిసికొనిన పిమ్మట ప్రాచ్యపాశ్చాత్య దేశములలో ఆర్థిక పోటీజరుగ గలదు. చైనా ప్రజా సామ్యము అధ్యక్షులు యూరోపు నందలి అన్ని ప్రభుత్వములకు ఇతర దేశముల పోటీకొరకు యూరోపు మైత్రి యవసరమని తెలిపిరి. కనుక ఈ విషయమును బట్టి భారత దేశమున కధినివేశ ప్రతిపత్తి యూరోప్యకుల కెంతయు బలము కలుగుచున్నది. కనుక భారత దేశమున కధినివేశ ప్రతిపత్తి నొసగుటకు గౌరవ ప్రదమే యగును. పరిపాలకుల కత్తిబలమునకు బదులు ప్రజాభిప్రాయము క్రమేణ ప్రాముఖ్యము వహించుచుండుట చరిత్రా పాఠకులకు విదితమే. ఇపుడు ప్రజల అభిప్రాయము ననుసరించియే పరిపాలన జరుగుచున్నది.

(ఇం)

కొడంగల్ విద్యాపరిస్థితులు

(నందిగామ దత్తాత్రేయ రావుగారు)

కొడంగల్ గుల్బర్గా జిల్లాలో చేరిన ఒక తాలూకా స్థలము గుల్బర్గా కర్నాటకమునకు చెందినను యీ తాలూకా మాత్రము ఆంధ్ర ప్రాంతమునకు చెందినదే ఈ తాలూకాకు సంబంధించిన ౧౫౦ గ్రామములును పూర్తిగ ఆంధ్రభూభాగముతే తాలూకా ప్రధానస్థలము జనసంఖ్య దాదాపు ౫ వేలకంటె అధికముగలదు నూటికి ౯౦ గురికి మాతృభాష ఆంధ్రమే, ఐనను వ్రాయు భాష మిక్కిలి వికృతి రూపమును దాల్చి హాస్యాస్పదముగ నున్నది, అదేమి చిత్రమో గాని గ్రామాధికారులు సహితము మాతృభాషను వదలి దస్తరములను మహారాష్ట్రములోనే వ్రాయుచు మహారాష్ట్రమునందే సర్కారి వ్యవహారములు జరుపుచుందురు ఇందువల్ల వీరి యుద్దేశము తాము జరుపు సర్కారి చర్య ప్రజాసామాన్యమునకు తెలియగూడదనియేమో?

నిజాంరాష్ట్రమే విద్యయందు అన్ని దేశములకంటె వెనుకబడియున్నదని చెప్పినప్పుడు ప్రత్యేకముగ మా తాలూకా విద్యాస్థితి హీనముగనున్నదని చెప్ప నవసరము లేదు. జనుల వేషభాషలు ఆంధ్ర వ్యక్తిత్వము నేమాత్రము బహిర్గతము చేయజాలని స్థితిలో నున్నవి.

తాలూకా ప్రధానస్థలములో ఒక మాధ్యమిక పాఠశాలయు అక్కడక్కడ పెద్దపెద్ద గ్రామములలో ౭ ప్రాథమిక పాఠశాలలును ౫-౬ లోకల్ఫండు పాఠశాలలును ౧౫-౨౦ యిద్దాది పాఠశాలలును ౪-౫ బాలికా పాఠశాలలును ప్రభుత్వము వారి వలన నెలకొల్పబడియున్నవి. తాలూకా యంతటిలో యించుమించు చిన్నవి పెద్దవి ౩౦-౪౦ పాఠశాలలున్నవని చెప్పవచ్చును పాఠశాలల సంఖ్య ౧౫౦ గ్రామ ప్రజల విద్యాభివృద్ధికి మాత్రము చాలదని చెప్పవచ్చును, ౫-౬ వీధి బడులు తప్ప ప్రజలచే నడుపబడు చున్న విద్యాసంస్థలేమియు గానరావు.

జనులలో విద్యాభిలాష చాల తక్కువగ నున్నది. బాలుర కున్నతవిద్య గరుపుటటుండ సాధారణముగ ప్రాథమిక విద్యగూడ నేర్పించువారరుదై యున్నారు. ఇందుకు గల కారణములు కొన్ని క్రింద నుదాహరించనైనవి —

౧. ప్రభుత్వ పాఠశాలలలో జనుల మాతృభాషయైన ఆంధ్రమునకు తగిన స్థానమివ్వక పోవుట.

౨. పాఠశాలలో చేరు ప్రతి బాలునకు నిర్బంధముగ ఉర్దు నభ్యసింపవలెనని యుండుట,

౩. ప్రాథమిక పాఠశాలలో ఆంధ్ర బాలురకు బాల శిక్ష ముగియగానే నిర్బంధముగ ఉర్దు ప్రారంభించి ఆంధ్ర భాష రెండవ వాచక పుస్తకముకంటె ఎక్కువగ నేర్పకుండుట.

౪. ప్రజల జీవనోపాధికి సంబంధించిన వ్యవసాయ పారిశ్రామిక వృత్తి విద్యలు నేర్పకుండుట

౫. దారిద్ర్యమువలన తలిదండ్రులు బాలురను చిన్నతనమునందే ఏదేని వృత్తియందుగాని నౌకరియందుగాని యుంచుట.

౬. లక్ష్మీ కటాక్షము పొందిన వారలకు జ్ఞానము వలన విద్య అవసరముగ తోచుట,

పరిస్థితులిట్లు ఉండుటవలననే విద్యాధికులరుదుగా నున్నారు. తాలూకా యంతటిలో పట్టభద్రు లొకరిద్దరుండ వచ్చును.

తాలూకా ప్రధాన స్థలములో ౧౩౧౯ సంవత్సరము లకు ముందొక వేద పాఠశాల ప్రజలచేత స్థాపింపబడి ౩-౪ సంవత్సరములత్యుత్తమముగ నిర్వహింపబడి పోషకులు మనస్పర్థలవలన మూతపడిపోయెను.

తాలూకా ప్రధాన స్థలములోని మాధ్యమిక పాఠశాలలో చదువుచుండు బాలురమాత్రమే గలరు పాఠశాలలో చేరుటకు అర్హతగలవారు గలరు. అప్పుడప్పుడు [illegible] పాఠశాల ప్రవేశానికి సమ్మతించ [illegible] ... [illegible]

... [illegible] పాఠశాలయును అనవసరములైయున్నవి. ౩౪ సంవత్సరములక్రిందట నేషనల్ పాఠశాల తమ బాలురకొరకేర్పరచియుండిరి. కాని ప్రజల సహకారము దృష్టమునకు, ప్రభుత్వసహాయము లభింపకపోవుటవలనను వెంటనే ఆగిపోయెను.

మహమ్మదీయ బాలికల విద్యాభ్యాసమునకొక ఉర్దు ప్రాథమిక బాలికా పాఠశాల ప్రభుత్వమువారివలన నడుప బడుచున్నది. కారణాంతరముల వలనను, మాతృభాష నేర్పక పోవుచుండుటవలనను హిందువులెవ్వరు తమ బాలికలను పాఠశాలకు పంపుటలేదు. హిందుబాలికల సంఖ్య మహమ్మదీయ బాలికలకంటె ఎంతో యెక్కువగలదు కాని విద్యాభిలాష చాలతక్కువ. హిందూబాలికల విద్యాభ్యాసమునకొక యిద్దాది పాఠశాలగలదు గాని శిక్షణతృప్తికరముగ లేకపోవుటవలన బాలికలను చాలమంది పంపుట లేదు. హిందూబాలికల యోగక్షేమములరసి ౫-౬ సంవత్సరములలోపు బాలికలకు ఉర్దు ప్రాథమిక పాఠశాలలోనే ఆంధ్ర బాలికల విద్యాభ్యాసమున కేర్పాటుచేయు చిన బాగుగ నుండగలదు.

—

H· E. H· The Nizam,s State Railway

ప్రకటన

౧౯౩౦ వత్సర దీపావళి వీక్ ఎండు రిటర్ను టిక్కెట్లు

—

మొదటి రెండవ తరగతుల వీక్ ఎండ్ రిటర్ను టిక్కెట్లు(Week End Return Tickets)దీపావళి పండుగకొరకు అక్టోబరు ౧౬ వ తేది గురువారమునాడును, అక్టోబరు ౨౨ వ తేది బుధవారమునాడును, ఇవ్వబడును. ఇవి అక్టోబరు ౨౦ తేది సోమవారము వరకును. అక్టోబరు ౨౭ వ తేదిసోమవారము వరకును, పనికివచ్చును.

చీఫ్ కమర్షియల్ మేనేజరు కార్యాలయము సికింద్రాబాదు ౭ అక్టోబరు ౧౯౩౦	(అనుమతిచే) ఇ. ఎ. బర్ను చీఫ్ కమర్షియల్ మేనేజరు

గోలకొండ బుక్ డిపో

౧ రెడ్డికుల నిర్ణయచంద్రిక	౧-౮-౦
౨ సంఘోద్ధరణము	౦-౯-౦
౩ పంచముల చరిత్ర	౦-౭-౦
౪ భారతీయ స్త్రీ ధర్మములు	౦-౪-౦

ఈ నాలుగు గ్రంథములు ఒకేసారి తెప్పించుకొనువారికి ౧ తిప్పన్న చరిత్రము ౨ జటికలింటి రామశతకము ౩ బమ్మెర పోతనామాత్య విజయము ౪ క్షయవ్యాధి ౫ కృష్ణలహరిమొత్తము ఒక రూపాయి పుస్తకములుచితముగ నివ్వబడును. తపాల ఖర్చులు వేరు.

కొన్లకుబూలియ్యతులు నూటికి రు ౩ లు,

గోలకొండ బుక్ డిపో
౧౯౦౯, తూప్బజారు హైద్రాబాదు (దక్కన్)

హైదరాబాదు సుదర్శన హోటలు

(Sudershan Hotel)
అఫ్జల్ గంజు హైద్రాబాదు.

విశాలమైనగదులు, పరిశుభ్రమైన రుచికరమగు భోజనము నగరమునకు మధ్యన ఆఫీసులు. కార్యాలయములు, పాఠశాలలు, మార్కెట్టులు బజారు మొదలగునవి అందుబాటులో గలవు. ఒకసారి దర్శించిన అన్నియు విశదము కాగలదు. ధరలు అతిచౌక. వెంటనే వివరములు కనుగొనుడు.

మేనేజరు

గోలకొండ పత్రిక

ఏజంట్లు

హైదరాబాదు
1 జి. ఆర్. మూర్తి — లింగంపల్లి
2 నా. గౌరీశంకరవర్మ — రెసిడెన్సీబజారు
3 కాళిదాసు బి పురోహిత్ — ,,
4 డి. యర్. మొహాలె ఫత్తరు మసీదు ఎదుట — గౌలిగూడ
5 భవానీ అండుకో నల్లగొండ

గోలకొండ పత్రిక

తూప్ బజారు హైద్రాబాదు దక్కన్.

సంవత్సరము చందా

	రు. ౭-౦-౦
అర్థ ,,	౩-౧౨-౦
విడి పత్రిక	౦-౧-౪

Printed and Published by G. Ramakrishna Reddi at Golkonda Power Press, Hyderabad Dn Editor K. Balakrishna Reddi.